క్లుప్తంగా

యాదయ్య మృతి తీరని లోటు

- ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

యాచారం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తెరటి యాదయ్య మృతి పార్టీకి తీరని లోటని ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి పేర్కొన్నారు. యాచారం గ్రామంలో ఆదివారం యాదయ్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు యాచారం మండలంలో పార్టీ బలోపేతానికి యాదయ్య ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మీపతిగౌడ్, దండెం రాంరెడ్డి, మర్రి నిరంజన్‌రెడ్డి, రాంరెడ్డి, నాయిని సుదర్శన్‌రెడ్డి తదితరులు యాదయ్యకు నివాళులర్పించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

తుర్కయంజాల్: ఇంజాపూర్‌లోని వేంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పాండు, సంయుక్త కార్యదర్శిగా ధనుంజయ రెడ్డి, కోశాధికారిగా హరినాయక్, కార్యవర్గ సభ్యులుగా శంకర్, దాసును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాజేంద్రప్రసాద్, ధర్మారావు సాంబశివుడు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

తుర్కయంజాల్: కారు గుర్తుకు ఓటు వేయాలని ఆదివారం మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకుర్మ కార్తీక్, మహిళా విభాగం అధ్యక్షురాలు అశ్విని ఇంటింటికీ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 230 బూత్ కనర్ యాదిరెడ్డి, నాయకులు రాంరెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బాల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్నంలో కాంగ్రెస్ ప్రచారం షురూ

ఇబ్రహీంపట్నం: మల్‌రెడ్డి రంగారెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఇబ్రహీంపట్నంలో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని మొదలుపెట్టారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ఇంటింటికీ వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మమత, పార్టీ నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



పోలీసుల కవాతు

మాడ్గుల: ప్రతిఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కెపిఎస్ రావు సూచించారు. మాడ్గుల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మాడ్గుల పోలీసులు ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీఎస్ రావు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల సీఐ రాజశేఖర్ ఎస్ఐ ఉపేందర్, పోలీసులు పాల్గొన్నారు.

ముస్లింలను మోసం చేసిన బీఆర్‌ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న ఖలీల్

ఆమనగల్లు: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముస్లింలను మోసం చేసిందని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖలీల్ ఆరోపించారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలకు సీఎం కేసీఆర్ అనేక హామీలిచ్చారని, హామీల అమలులో విఫలమయ్యారని మండిపడ్డారు. 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కేసీఆర్.. పదేళ్లు కావస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మాజీ సీఎం వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి ముస్లింల అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక మసీదుల కమిటీ అధ్యక్షుడు గౌస్ మొయినుద్దీన్, ఖాదర్‌ఖాద్రి, జహంగీర్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టండి

- అభివృద్ధికి పెద్దపీట వేశాం
- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



సభలో ప్రసంగిస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మంచాల: బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం ఆ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అభ్యర్థించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. శనివారం రాత్రి మంచాల మండలంలోని లోయపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. మారుమూల గిరిజన తండాలకు రోడ్డు రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసి అభివృద్ధికి నాంది పలికామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనేక విద్యాసంస్థలు, పరిశ్రమలను తెచ్చామని గుర్తుచేశారు. దీంతో భవిష్యత్‌లో యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని తెలిపారు. అదేవిధంగా ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ కల్పించడమేగాకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీ నర్మద, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు భద్రినాథ్ గుప్తా, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 2931 కోట్లతో అభివృద్ధి

తుర్కయంజాల్: రూ. 2931 కోట్లతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన పురపాలక సంఘం పరిధిలోని కమ్మగూడ, ఇంజాపూర్‌లోని సీఆర్‌పీఎఫ్ కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, అందువల్లే ఓట్లు అడుగుతున్నానని, ప్రజలు ఆశీర్వదించి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, కౌన్సిలర్ శ్రీలత, నాయకులు రాజిరెడ్డి, ఆనంద్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చిన్నయ్య, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్.. ఆకర్ష..!

- అధికారమే లక్ష్యంగా హస్తం నేతల వ్యూహం
- రేవంత్ సమక్షంలో పార్టీలో చేరిన వెంకటేశ్వర్లు



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెంకటేశ్వర్లు గౌడ్

మాడ్గుల: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్‌కు పదునుపెట్టింది. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా హస్తం నేతలు పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం సుద్దపల్లి సర్పంచ్, అమనగల్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లు, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, ఎంపీపీ పద్మారెడ్డి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ పాండుగౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి సమక్షంలో..

మాడ్గుల మండలానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కృష్ణగౌడ్, యాదయ్య, చిన్న,పెద్దయ్య, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపత్ కుమార్, పెద్దయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి సమక్షంలో..

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్, ఉప్పరిగూడ గ్రామాలకు చెందిన పలువురు యువకులు ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి రంగారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప్పరిగూడకు చెందిన బూడిద రాంరెడ్డితో పాటు మరో 20 మంది పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశ్‌కుమార్, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీ కార్యకర్తల చేరిక

యాచారం: మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ కార్యకర్తలు ఆదివారం మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక సర్పంచ్ కవిత సమక్షంలో వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. నెల రోజుల పాటు పార్టీకి పనిచేస్తే.. ఆ తర్వాత ఐదేళ్ల పాటు మీకు సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బట్టు శ్రీనివాస్, శ్రీశైలం, పర్వత్‌రెడ్డి, యాదగిరి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జంగయ్య, శేఖర్‌గౌడ్, రాజారెడ్డి, మురళీ, యాదయ్య తదితరులు ఉన్నారు.

'గ్యారంటీ'గా అమలు చేస్తాం



కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

- కల్వకుర్తి అభివృద్ధే లక్ష్యం
- జైపాల్‌యాదవ్ విఫల నేత
- కసిరెడ్డి నారాయణరెడ్డి
- కాంగ్రెస్‌లో పలువురు చేరిక

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రకటించారు. ఆదివారం మండలంలోని టాక్‌రాజ్‌గూడలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి గడప గడపకూ వెళ్లి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు.

జైపాల్‌యాదవ్ చేసింది శూన్యం

నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నియోజకవర్గ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా.. నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించలేదని తప్పుబట్టారు. విద్యా, వైద్య రంగాలను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా టాక్‌రాజ్‌గూడలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుజాత, జగన్‌నాయక్, బలరాంనాయక్‌తో పాటు పలువురు నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, గిరిజన సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

ఆమనగల్లు: దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసా ఇచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సమక్షంలో దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకుడు ఆవుల వెంకటేశ్, బొడ్డు శంకర్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం జరిగిన సభలో నారాయణరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పారు. అన్ని మండల కేంద్రాల్లో అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారు. 2014 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు దివ్యాంగులు మద్దతు ఇచ్చారని, ప్రస్తుత ఎన్నికల్లో కూడా తనను బలపర్చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, దివ్యాంగుల సంఘం నాయకులు సాజిద్ అలీ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మహేశ్వరం: నేడు (సోమవారం) మండల కేంద్రం ఎంపీడీఓ సమావేశం హాల్‌లో ఇన్‌చార్జి ఎంపీపీ ఆర్.సునీతాఅంధ్యా నాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపీడీఓ నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నా గెలుపునకు సహకరించండి

మహేశ్వరం: మహేశ్వరంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి నివాసానికి వెళ్లి తమకు మద్దతు తెలిపి పార్టీ గెలుపునకు కృషి చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. పార్టీలో ఉన్న చిన్న చిన్న విభేదాలను పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం ముందుకెళ్దామని సూచించారు. పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు కృషిని గుర్తించి పార్టీ తగిన గౌరవం ఇస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి నాయకుడు, కార్యకర్తను కలుపుకొని గెలుపు కోసం పని చేస్తామన్నారు. అంతకుముందు తన గెలుపు కోసం పని చేయాలని దేప భాస్కర్‌రెడ్డిని కోరగా తన అనుచరులతో మాట్లాడి, పార్టీ ఆదేశానుసారం నడుచుకుంటానని తెలిపారు.

కమలం జెండా ఎగరడం ఖాయం

మహేశ్వరం: డిసెంబర్ 3న మహేశ్వరం గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రం ఎస్ఎస్ గార్డెన్‌లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపించారు. తుక్కుగూడ, సర్దార్‌నగర్, మన్సాన్‌పల్లి గ్రామాల్లో నిర్మించిన డబుల్ ఇళ్లను మంత్రి సబితారెడ్డి స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ముస్లింలకు పంపిణీ చేసిందన్నారు. మహేశ్వరాన్ని మరో పాతబస్తీగా మారుస్తుందని విమర్శించారు. మహేశ్వరంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు స్థానికేతరులు పోటీ చేస్తున్నారని, స్థానికుడినైన తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, బీజేపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులపై ఇంకా చిన్నచూపే



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

- కులవివక్ష, దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికట్టాలి
- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ

ఇబ్రహీంపట్నం: దేశానికి స్వాతంత్య్రం వచ్చి 76 ఏళ్లు గడిచినా దళితులను ఇంకా చిన్నచూపు చూస్తున్నారని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. కుల వివక్ష, దాడులు, అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యంగా మారాయని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో దళిత్ సమ్మిట్ జిల్లా సదస్సును కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సామేల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కులవివక్షతను పెంచిపోషిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ బ్యాగ్‌లాగ్ పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదని సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగసంస్థల రక్షణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు, దళితులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని తదితర డిమాండ్లతో డిసెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్‌కారత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్, చెన్నకయ్య, మనోహర్, జంగయ్య, ఆనంద్, బుచ్చయ్య, గణేశ్, మధు, గిరి పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. సేవకుడిలా పనిచేస్తా



సమావేశంలో మాట్లాడుతున్న దయానంద్‌గౌడ్

- మెజార్టీ స్థానాల్లో గెలిస్తే బీసీ అభ్యర్థే సీఎం
- పార్టీ అభ్యర్థి దయానంద్‌గౌడ్

ఇబ్రహీంపట్నం: బీజేపీకి అవకాశం ఇవ్వండి.. ప్రజలకు సేవకుడిలా పనిచేస్తానని ఆ పార్టీ ఇబ్రహీంపట్నం అభ్యర్థి దయానంద్‌గౌడ్ ప్రకటించారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో బీజేపీ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీకి మెజార్టీ స్థానాలొస్తే బీసీ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థే ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో జరుగుతున్నఅభివృద్ధిని ప్రజలకు వివరించాలని కాషాయ శ్రేణులను కోరారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలనలో దేశానికి, రాష్ట్రానికి ఒరిగిందేమి లేదన్నారు. ఇబ్రహీంపట్నంలో కాషాయం జెండాను ఎగురవేస్తామని జిల్లా బీజేపీ ఇన్‌చార్జి అరుణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బూత్ స్థాయిలో ఓటర్లను కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, అశోక్‌గౌడ్, లచ్చిరెడ్డి, అంజయ్యయాదవ్, అర్జున్ రెడ్డి, భాస్కర్, సత్యనారాయణ, భాషయ్య, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలిస్తేనే అభివృద్ధి



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్, జహంగీర్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని 11వ వార్డులో కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందించారని వివరించారు. సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు కావాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సైదులుగౌడ్, కొమ్ము ప్రసాద్, సతీష్, శివ, రంజిత్, గోపి, యాదయ్య, మైసయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని గెలిపించండి



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్ర అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, దళితబంధు, ఆసరా పెన్షన్లు, ఆరోగ్యలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాలు అందరికీ చేరువయ్యాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గ్రామాల రూపురేఖలు మార్చడానికి కిషన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నాగమణి, ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బీరప్ప, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మగుడిలో పూజలు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలవాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లమ్మగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అండాలు, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్, మాజీ సర్పంచ్ దానయ్య, నాయకులు నర్సింహ, దానయ్య, దన్‌రాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ యాదగిరి ఇంటింటి ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. బస్తీల్లో ఆయన పర్యటిస్తూ కిషన్‌రెడ్డిని గెలిపించాలని వేడుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శివ, షబ్బీర్, రవి, పవన్, బాబు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం బీజేపీతోనే



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆమనగల్లు: బీసీలకు రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్ అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి అధికామిస్తే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారని గుర్తుచేశారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాంపాల్‌నాయక్, శ్రీకాంత్‌సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని చెప్పారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు సాయి, కౌన్సిలర్‌లు నర్సింహ, చెన్నకేశవులు, విజయ్‌కృష్ణ, లక్ష్మణ్, రాములు, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విపక్షాలకు డిపాజిట్లు గల్లంతు

తలకొండపల్లి: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ముఖ్యమంత్రి పదవి ఇస్తామని అమిత్ షా ప్రకటించడంతో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం వీస్తుందని, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని ఎద్దేవాచేశారు. కల్వకుర్తిలో కషాయ జెండాను ఎగురవేస్తామని ధీమావ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

మాడ్గుల: మాడ్గుల మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి చేస్తామని అమిత్ షా ప్రకటించిన నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు పెద్దయ్య, నాయకులు వెంకటేశ్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.